TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 364 | ఆదివారం 19 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## హోర్ముజ్ జలసంధి మళ్లీ బంద్: అమెరికాపై ఇరాన్ ఆగ్రహం..

ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హోర్ముజ్ జల సంధిని ఇరాన్ ఇవాళ (శనివారం) మళ్లీ మూసివేసింది. లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత శుక్రవారం(నిన్న)రోజే ఈ మార్గాన్ని తెరిచిన ఇరాన్, కేవలం 24 గంటల వ్యవధిలోనే మళ్లీ పాత ఆంక్షలను కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా తన వాగ్దా నాలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని, ఇరాన్ ఓడరేవులపై నౌకాదళ దిగ్బంధనాన్ని కొనసాగిస్తోందని ఇరాన్ ఆరోపించింది.

2



## మహిళలకు హక్కులు కల్పించేందుకు కృషి చేస్తూనే ఉంటాం: రిజిజు

లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంతో.. 2014 తర్వాత మోదీ ప్రభుత్వానికి తొలి వైఫల్యం ఎదురైంది. దీనిపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. విపక్షాలు ఈ బిల్లును అడ్డుకుని మహిళల పట్ల వ్యతిరేకతను చాటుకున్నాయని మండిపడ్డారు.

2



2

## అమెరికా సైనికులకు భోజనం పెడతాం.. ఇరాన్ వ్యంగ్య వ్యాఖ్యలు

కొన్ని వారాలుగా పశ్చిమాసియాలో ఉంటున్న అమెరికా సైనికులు తీవ్ర ఆహార కొరత ఎదుర్కొంటున్నారని వార్తలు వస్తున్నాయి. పల చటి రెండు చపాతీలు, కొన్ని క్యారెట్ ముక్కలు, కొద్దిగా మాంసం మాత్రమే ఉన్న అమెరికా సైనికుల భోజనం ప్లేట్‌లకు సంబంధి ంచిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## బీజేపీ మిత్రపక్షాలకు

# భవిష్యత్తులో ఇబ్బందులే

- చంద్రబాబునాయుడు పరిస్థితి కూడా అలాగే
- నితీశ్ కుమార్, ఏక్‌నాథ్ షిండేల పరిస్థితి చూస్తున్నాం
- లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమే
- వాటిని అమల్లోకి తీసుకువచ్చేది రాష్ట్ర ప్రభుత్వాలు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనుగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబా బు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేల పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ఈరోజు(శనివారం) ఢిల్లీలో మీడియాతో సీఎం చిట్‌చాట్



చేశారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉండటంతో.. టీడీపీకి ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు.

## లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు

# తెలుస్తోంది: హరీశ్ రావు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలు ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశాయని వ్యాఖ్యానించారు. బీజేపీ ఎంపీని కిషన్ రెడ్డి వెనుకేసుకొస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ – పాక్ విభజనతో తెలంగాణను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు.

వార్త 2లో



## ఆ బిల్లును ఓడించినందుకు

# ప్రియాంకకు సీఎం రేవంత్ ధన్యవాదాలు





2

వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు(శనివారం) ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు.



2

## తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు హౌస్ అరెస్ట్

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు నేడు పిలుపునివ్వడంతో ఈరోజు ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గుహ నిర్బంధం చేశారు.

## తెలంగాణను తేజస్వీ సూర్య అవమానించారు: పొన్నం

హైదరాబాద్: ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణను బిజెపి ఎంపి తేజస్వీ సూర్య అవమానించారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తేజస్వీ మాటలు పార్లమెంట్ రికార్డులో ఉండకూడదని పేర్కొన్నారు. తేజస్వీ తెలంగాణను అవమానిస్తుంటే బిజెపి ఎంపిలు నోరు మెదపలేదని ఆక్షేపించారు. డీలిమిటేషన్‌లో దక్షిణాదికి ఎన్డిఎ అన్యాయం చేసే ప్రయత్నం చేసిందని పొన్నం అన్నారు. "మహిళ బిల్లును డీలిమిటేషన్‌తో ముడి పెట్టకుంటే కాంగ్రెస్ మద్దతిస్తుంది. కేంద్రం కుట్రపూరితంగా మహిళ బిల్లును పార్లమెంట్‌లో పెట్టింది" అని ఆరోపించారు.



# బీజేపీ మిత్రపక్షాలకు భవిష్యత్తులో ఇబ్బందులే

చంద్రబాబునాయుడు పరిస్థితి కూడా అలాగే
నితీశ్ కుమార్, ఏక్‌నాథ్ షిండేల పరిస్థితి చూస్తున్నాం
లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమే
వాటిని అమల్లోకి తీసుకువచ్చేది రాష్ట్ర ప్రభుత్వాలు
తెలంగాణ ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనుగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబా బు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేల పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ఈరోజు(శనివారం) ఢిల్లీలో మీడియాతో సీఎం చిట్‌చాట్ చేశారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉండటంతో.. టీడీపీకి ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. వాటిని అమల్లోకి తీసుకువచ్చేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు, అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తాను రాజుగా 2/ 3వ వంతు మెజార్టీతో చట్టం చేసుకుంటే ఎవరూ ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు కేంద్రం రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## హోర్ముజ్ జలసంధి మళ్లీ బంద్: అమెరికాపై ఇరాన్ ఆగ్రహం..

టెహ్రాన్/వాషింగ్టన్, అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ ఇవాళ (శనివారం) మళ్లీ మూసివేసింది. లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత శుక్రవారం(నిన్న)రోజే ఈ మార్గాన్ని తెరిచిన ఇరాన్, కేవలం 24 గంటల వ్యవధిలోనే మళ్లీ పాత ఆంక్షలను కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా తన వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని, ఇరాన్ ఓడరేవులపై నౌకాదళ దిగ్బంధనాన్ని కొనసాగిస్తోందని ఇరాన్ ఆరోపించింది. లెబనాన్ ఒప్పందం నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ తెరిచినప్పటికీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'జలసంధిని తెరవడాన్ని




స్వాగతిస్తున్నాం.. కానీ ఇరాన్ ఓడరేవులపై మా నౌకాదళ దిగ్బంధనం మాత్రం కొనసాగుతుంది' అని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమం, ఇతర అంశాలపై పూర్తిస్థాయి ఒప్పందం కుదిరే వరకు ఈ దిగ్బంధనం తొలగించే ప్రసక్తే లేదని ట్రంప్ తేల్చి చెప్పారు. దీనిని 'సముద్రపు దొంగతనం'గా అభివర్ణించిన ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ , తమ ఓడరేవులపై ఆంక్షలు తొలగించే వరకు జలసంధిలో కఠినమైన నియంత్రణ ఉంటుందని ప్రకటించింది. అంతర్జాతీయ ఒప్పందాల విషయంలో అమెరికా తన బాధ్యతలను నెరవేర్చడంలో విఫలమైందని ఇరాన్ ఆరోపిస్తోంది. ముఖ్యంగా ఆర్థిక ఆంక్షల సడలింపు, దౌత్యపరమైన వాగ్దానాలను అమెరికా తుంగలో తొక్కిందని ఇరాన్ పేర్కొంది. అమెరికా, దాని మిత్రదేశాల తీరు తమ జాతీయ భద్రతకు ముప్పుగా పరిణమిస్తోందని, అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఇరాన్ ప్రభుత్వం వెల్లడించింది.

### ట్రంప్ ఏం చెప్పారు?

ట్రంప్ తన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. 'హోర్ముజ్ జలసంధి వ్యాపారానికి, ప్రయాణానికి పూర్తిగా సిద్ధంగా ఉండాలి. కానీ, ఇరాన్‌కు సంబంధించి మా నౌకాదళ దిగ్బంధనం మాత్రం 100 శాతం ఒప్పందం కుదిరే వరకు అమల్లోనే ఉంటుంది.' అన్నారు.

### ఇరాన్ తాజా ఆంక్షలు ఇవే:

ఇరాన్ పార్లమెంటరీ కమిటీ హెడ్ ఇబ్రహీం అజీజీ తెలిపిన వివరాల ప్రకారం.. అనుమతి పొందిన వాణిజ్య నౌకలను మాత్రమే జలసంధి గుండా అనుమతిస్తారు. ఈ మార్గం గుండా వెళ్లే నౌకలు కచ్చితంగా 'టోల్ ఫీజు' చెల్లించాల్సి ఉంటుంది. ఇరాన్ అనుమతించిన నిర్దేశిత మార్గం లోనే ప్రయా ణించాల్సి ఉంటుంది. ఇక, వచ్చే సోమవారం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో అమెరికా, ఇరాన్ ప్రతినిధుల మధ్య రెండో విడత చర్చలు జరగనున్నాయి. ఈ చర్చల్లో ఏవైనా సానుకూల నిర్ణయాలు వస్తాయో లేదో అని ప్రపంచ దేశాలు ఆశగా ఎదురుచూస్తున్నాయి.

## మహిళలకు హక్కులు కల్పించేందుకు కృషి చేస్తూనే ఉంటాం: రిజిజు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంతో.. 2014 తర్వాత మోదీ ప్రభుత్వానికి తొలి వైఫల్యం ఎదురైంది. దీనిపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ.. విపక్షాలు ఈ బిల్లును అడ్డుకుని మహిళల పట్ల వ్యతిరేకతను చాటుకున్నాయని మండిపడ్డారు. ఇందుకు విపక్ష పార్టీలు ప్రజాస్వామ్యబద్ధంగా శిక్ష అనుభయిస్తాయన్నారు. లోక్‌సభలో బిల్లు విఫలమవడం పట్ల ప్రభుత్వం తీవ్ర నిరాశ చెందిందని, అయితే.. ఇందులో కేంద్ర, బీజేపీ వైఫల్యమేమీ లేదని స్పష్టం చేశారు. ఇది అం దరికీ ఓ చీకటి రోజు అని, కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటున్న తీరు సిగ్గుచే టని, ఖండించదగినదని రిజిజు అన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ.. పార్లమెంట్ సమావేశాలు అత్యంత విజయవంతమయ్యాయని రిజిజు చెప్పుకొచ్చారు. 'మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం, అప్రజాస్వామికం అని రాహుల్ గాంధీ అంటే.. మహిళలకు హక్కులు ఇవ్వడం ఎలా అప్రజాస్వామికం అవుతుందో ఆయనకే తెలియాలి. ఆయన ఆలోచనా విధానం ఎలాంటిదో నేను చెప్పలేను' అని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై ప్రతిపక్షాల ఆరోపణలను రిజిజు తిప్పికొట్టారు. లోక్‌సభలో ఏ రాష్ట్రం కూడా తన ప్రాతినిధ్యాన్ని కోల్పోదని హోం మంత్రి అమిత్ షా ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తుచేశారు. దేశంలో జనాభా పెరిగినందున.. అందుకు తగినట్టుగా సవరణ అనివార్యమైందని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు నియోజకవర్గాల పునర్విభజనను ఎందుకు ముడిపెట్టారో కాంగ్రెస్‌కు అర్థమైందని, అయినప్పటికీ దానిని ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. కేవలం రాహుల్ కారణంగానే తామీ బిల్లును వ్యతిరేకించక తప్పడం లేదని చాలా మంది కాంగ్రెస్ నేతలు తనతో చెప్పారని రిజిజు పేర్కొన్నారు. దిగువ సభలో మహిళలకు ఎక్కువ ప్రాతినిధ్యం ఉండటాన్ని కాంగ్రెస్ సహించడం లేదన్నారు. 'అమిత్ షా ఈ విషయంపై లిఖితపూర్వక వివరణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. బిల్లును ఓడించిన తర్వాత కాంగ్రెస్ పన్నబోయే ఉచ్చులో మనం పడొద్దు' అని కిరణ్ రిజిజు మీడియా వేదికగా అన్నారు. కాంగ్రెస్ హయాం నాటి బిల్లులో ఫుల్‌స్టాప్, కామా కూడా మార్చలేదన్న రిజిజు.. మహిళల హక్కుల కోసం తాము కృషి చేస్తూనే ఉంటామని తెలిపారు.

## అమెరికా సైనికులకు భోజనం పెడతాం.. ఇరాన్ వ్యంగ్య వ్యాఖ్యలు

కొన్ని వారాలుగా పశ్చిమాసియాలో ఉంటున్న అమెరికా సైనికులు తీవ్ర ఆహార కొరత ఎదుర్కొంటున్నారని వార్తలు వస్తున్నాయి. పలచటి రెండు చపాతీలు, కొన్ని క్యారెట్ ముక్కలు, కొద్దిగా మాంసం మాత్రమే ఉన్న అమెరికా సైనికుల భోజనం ప్లేట్‌లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఇరాన్ వ్యంగ్యంగా స్పందించింది. అమెరికా సైనికులకు తాము భోజనం పెడతామని ఇరాన్ వ్యాఖ్యానించింది. గత కొన్ని వారాలుగా పశ్చిమాసియాలో వేలాది మంది అమెరికా సైనికులు విధులు నిర్వహిస్తున్నారు. యూఎస్ఎస్ ట్రిపోలి, యూఎస్ఎస్ అబ్రహం లింకన్ యుద్ధ నౌకలు హోర్ముజ్ దిగ్బంధనంలో పాల్గొంటున్నాయి. అయితే ఇటీవలి కాలంలో సముద్ర మార్గంలో ఆటంకాల నేపథ్యంలో సరఫరా వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. దీంతో అమెరికా సైనికులకు సరిపడా ఆహారం అందడం లేదని సమాచారం. తమకు వడ్డిస్తున్న ఆహారానికి సంబంధించిన ఫొటోలను సైనికులు తమ కుటుంబ సభ్యులకు పంపించారు. యుద్ధం వల్ల గగనతలం మూసివేతలు, రవాణా సమస్యల కారణంగానే ఈ సమస్య తలెత్తినట్టు సమాచారం అయితే ఇది పూర్తి స్థాయి ఆహార సంక్షోభం కాదని, యుద్ధ సమయంలో సాధారణంగా ఎదురయ్యే లాజిస్టిక్స్ సమస్యేనని అమెరికా చెబుతోంది. అమెరికా సైనికులు ఎదుర్కొంటున్న ఈ పరిస్థితిపై ఇరాన్ అధికారులు, నాయకులు వ్యంగ్యంగా స్పందించారు.

## లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోంది: హరీశ్ రావు

జగిత్యాల, అన్వేషనేత్రం ప్రతినిధి

: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలు ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశాయని వ్యాఖ్యానించారు. బీజేపీ ఎంపీని కిషన్ రెడ్డి వెనుకేసుకొస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ – పాక్ విభజనతో తెలంగాణను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు.

## ఆ విషయాన్ని సీఎం రేవంత్ ముందే ప్రకటించారు: వేముల వీరేశం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మహిళ గురించి మాట్లాడే అర్హత బీజేపీకి ఉందా అని ప్రభుత్వ విప్ వేముల వీరేశం మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందదని తెలిసి కూడా పార్లమెంట్‌లో పెట్టడం కుట్ర కాదా అని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల తరపున సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. బీజేపీ కుట్రలను రేవంత్ పసిగట్టి ఛేదిస్తున్నారన్నారు. రేవంత్ విజన్ ఉన్న నాయకుడంటూ కొనియాడారు. దక్షిణాది రాష్ట్రాలను అప్రమత్తం చేసిన నాయకుడు రేవంత్ అని అన్నారు. ఇండియా కూటమి ఏకమై దేశాన్ని కాపాడిందని ప్రభుత్వ విప్ తెలిపారు. మోదీకి కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని ప్రభుత్వ విప్ వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది రాష్ట్రాలను బానిసత్వంలోకి నెట్టాలన్న మోదీ కుట్రలు భగ్నమయ్యాయన్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజలను, పార్టీలను రేవంత్ మేల్కొలిపారని తెలిపారు. డీలిమిటేషన్, మహిళా బిల్లు వేరువేరని రేవంత్ మొదటి నుంచి చెప్పారని.. రెండు బిల్లులు కలిపి తెస్తే ఆగిపోతాయని రేవంత్ ముందే ప్రకటించారని అన్నారు. మోదీ కుట్రలతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రేవంత్ హెచ్చరించారన్నారు. బీజేపీ కుట్రలను నివారించడంలో ఇండియా కూటమి విజయం సాధించిందని వీరేశం తెలిపారు. బీజేపీ కుట్రలను ఛేదించడంలో రాహుల్ సక్సెస్ అయ్యారన్నారు. 2023 మహిళా బిల్లును అమలు పరచడానికి ఏం నొప్పి అంటూ మండిపడ్డారు. తమిళనాడు, బెంగాల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మోదీ కుట్రలు చేశారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ కమిటీలో మహిళలను ఎందుకు తీసుకోలేరని ప్రశ్నించారు. మహిళల పట్ల చిత్తశుద్ధి లేని పార్టీ బీజేపీ అంటూ విరుచుకుపడ్డారు. బీజేపీ నేతలు మహిళలను వంటింటి కుందేళ్లలాగే చూస్తారన్నారు. రాజకీయ ప్రయోజనం కోసమే బిల్లు పెట్టినట్టు ప్రధాని మోదీ ఒప్పుకున్నారని ప్రభుత్వ విప్ వేముల వీరేశం పేర్కొన్నారు.

## ఆ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం రేవంత్ ధన్యవాదాలు

న్యూఢిల్లీ/హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు(శనివారం) ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు. 'దక్షిణాది రాష్ట్రాలను ఏకీకృతం చేయడంలో నా కృషిని ప్రియాంక గాంధీ అభినందించారు' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రం ఏర్పాటుకు విన్నవించారు. ఆటో, రక్షణ రంగాల ఉత్పత్తులు, రోబోటిక్స్ తయారీకి ప్రత్యేక పార్కుల కోసం ప్రతిపాదించారు ముఖ్యమంత్రి. 2034 నాటికి హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కేంద్రం సహకారం కోరారు. ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా జాతీయ స్థాయి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కుమార స్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు హౌస్ అరెస్ట్

హైదరాబాద్:

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు నేడు పిలుపునివ్వడంతో ఈరోజు ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గృహ నిర్బంధం చేశారు. లోక్ సభలో నిన్న(శుక్రవారం) మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ సిద్ధమైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. మరోవైపు పోలీసులు తనను నిర్బంధించడంపై ఆయన ఆగ్రహించారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టేది లేదని రాంచందర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరికి నిరసనగా ఈరోజు దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు. పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేశారని, అయినా తమ పార్టీ శ్రేణులు, నాయకులు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తారని హెచ్చరించారు. దేశంలో ఇంకా రాచరిక పాలన కావాలని కాంగ్రెస్ భావిస్తోందని మండిపడ్డారు. ఒక్క ముస్లిం సమాజానికి మేలు చేసేందుకు ఈ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు, తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలని అన్నారు.

## సింహం బయటికి వస్తుందంటే గుంట నక్కల గుండెల్లో దడ పుడుతుంది: కెటిఆర్



జగిత్యాల:

సింహం బయటికి వస్తుందంటే గుంట నక్కల గుండెల్లో దడ పుడుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జగిత్యాలలో సభ పెడతానంటే ఆ సభను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మేడిగడ్డ పోయేందుకు రెండేళ్లుగా రేవంత్ రెడ్డికి సమయం లేదు కానీ కెసిఆర్ సభ పెట్టిన రోజే వెళ్తున్నాడని ధ్వజమెత్తారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కెసిఆర్ 'ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను పర్యవేక్షించిన అనంతరం మీడియాతో కెటిఆర్ మాట్లాడారు. జగిత్యాలకు వచ్చే రోడ్డు మూడేళ్లలో గుర్తులేదు కానీ ఈరోజే తవ్విస్తాడని అంటున్నారని, రేవంత్ రెడ్డి హైట్ ఒకటే అనుకున్నా మెదడు కూడా చిన్నదేనని ఎద్దేవా చేశారు. ఇంత చిల్లర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా ఉండదని కెటిఆర్ మండిపడ్డారు. కెసిఆర్ వస్తున్నడంటే చాలు జగిత్యాలలో ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో రాజకీయ పునరేకీకరణ జరుగుతోందన్నారు. జగిత్యాల నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర మొదలు కాబోతోందని, సిఎం రేవంత్‌రెడ్డిది అట్టర్ ఫ్లాఫ్ పాలన అని ధ్వజమెత్తారు.

అన్వేషనేత్రం

# వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

**కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను పునరుద్ధరించాలాని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు.**

**నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం, ఏప్రిల్ 18:**

శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఆర్ డిఏ పిడి శేఖర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు కావడం వలన వందలాది కుటుంబాలకు వ్యవసాయ పనులు లేని కాలంలో వంద రోజుల పని ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఈ పనికి కావాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వమే 90శాతం భరించడం వలన గ్రామ పంచాయితీ సైన, రాష్ట్ర ప్రభుత్వం పైన ఏలాంటి ఆర్థిక భారం లేకుండా అభివృద్ధి పనులు అమలు చేసే అవకాశం ఇప్పటి వరకు ఉన్నది. దూర ప్రాంతాలకు వెళ్ళితే లోకల్ కిరాయిలు, త్రాగు నీటికి, . పనిముట్లు సాన పట్టుకోవడానికి ప్రత్యేకమైన అలవెన్సులు కూడా వేతనంతో



పాటు కూలీలకు ఇచ్చేవారు. ఈ నిధులతో గ్రామంలో సిసి రోడ్లు, రైతు వేదికలు, కాకతీయమిషన్ పేరుతో చెరువులు బాగుచేసుకోవడం, పంచాయితీ, స్కూల్ బిల్డింగ్లు నిర్మాణంతో పాటు వ్యక్తి గత మరుగుదోడ్లు నిర్మాణాన్ని పేదలు చేసుకున్నారు. చదువుకున్న పిల్లలు మేట్లు, ఫీల్అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు వంటి ఉద్యోగాలు మన గ్రామంలో పొందినారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విబీ-జి రామ్ జి కొత్త చట్టం వలన పని దినాలు 125రోజులకు పెంచాము అని ప్రచారం చేస్తున్నారు. కానీ వాస్తవంగా దీనికి ఇచ్చే నిధులు బాధ్యత నుండి తప్పుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు భరించాలని నిర్ణయం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తేనే కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వడానికి అవకాశం ఉంది. లేకపోతే పని అగిపోతుంది. వ్యవసాయ సీజన్లో 60రోజుల పని ఆపాలని నిర్ణయం చేశారు. మహాత్మ గాంధీ గారి పేరును తోలగించారు. పైన పేర్కొన్న ఉద్యోగాలు, కూలీల అలవెన్సులు ఉంటాయి అనే గ్యారంటీ లేదు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కుటుంబాలకు, వాళ్ళు చెప్పిన పనులను మాత్రమే గ్రామ పంచాయితీలు పెట్టాలని నిర్ణయం చేశారు. కేంద్ర ప్రభుత్వ బ్యాంకులలో మాత్రమే కూలీల వేతనాలు వేస్తారట ఇంత ప్రమాధకరమైన ఈ చట్టాన్ని రద్దు చేసి మన గ్రామ ప్రజలందరికీ ఉపయోగపడే పాత మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి అమలు చేయాలని పంచాయితీ తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు పెండింగ్ బిల్లుల వెంటనే చెల్లించాలని, రెండు పూటల ఫోటోల విధానం రద్దు చేయాలని పనిచేసే చోట మంచి నీరు మెడికల్ కిట్టు,వార వారంపే స్లిప్స్ ఇవ్వాలని కోరుతూ ఏప్రిల్ 21 నుండి 25 వరకు అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బోజ్జ చిన్న వెంకులు, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, కంబాలపల్లి ఆనంద్ కత్తుల లింగస్వామి చింతపల్లి లూర్దు మారయ్య, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి.

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారీ ఐలయ్య మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**నల్లగొండ,అన్వేషనేత్రం,ఏప్రిల్ 18:**





శనివారం నల్గొండ మండలం జి చెన్నారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని ఆరోపించారు. వెంటనే గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో కూడా భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. రెండు పూటలా ఫోటోలు తీసే విధానం రద్దు చేయాలని పని ప్రదేశాలలో మెడికల్ కిట్టు మంచినీటి సదుపాయం కల్పించాలని గడ్డపార పారా తట్టలు పనిముట్లు అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని, రెండు పూటలా ఫోటోలు విధానం రద్దు చేయాలని ఈనెల 21 నుండి 25 వరకు అన్ని మండల కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు వల్కి భారతమ్మ, ఉపాధ్యక్షులు గని పెల్లి అలీస్వామి, కార్యదర్శి దర్శనం రామదేవి, సహాయ కార్యదర్శి ఉప్పునూతల కవిత, కోశాధికారి మైలపాక జ్యోతిని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కట్ట అంజయ్య ఫీల్డ్ అసిస్టెంట్ సునీత ఉపాధి హామీ కూలీలు ఊశయ్య సైదులు జ్యోతి మంగమ్మ అలివేలు విజయనిర్మల లలిత తదితరులు పాల్గొన్నారు

# ఎండ తీవ్రత అధికమవుతుంది జాగ్రత్త వహించండి

రోజుకు కనీసం 4 లీటర్ల నీరు తాగండి.
మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు బయటకు వెళ్లడం నివారించండి.
తేలికపాటి, కాటన్ బట్టలను ధరించండి.
తల తిరగడం, అలసట వంటి లక్షణాలు ఉంటే వెంటనే విశ్రాంతి తీసుకోండి

లి జాగ్రత్తగా ఉండండి - ఆరోగ్యంగా ఉండండి




# ఒకే రోజు రెండు క్లిష్ట ఆపరేషన్లు...వైద్యుల ప్రతిభకు నిదర్శనం

ఆరోగ్యశ్రీతో ఉచితంగా అతి క్లిష్ట శస్త్రచికిత్స -- విజయవంతంగా పూర్తి

పేద ప్రజలకు వరంగా మారిన ఆరోగ్యశ్రీ సేవలు

హెల్తి పై హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ సేవలు -- పేదలకు నిజమైన వరం





సూర్యాపేట జిల్లా కేంద్రంలో జమ్మిగడ్డ 20వ వార్డు హెల్దిపై ఆసుపత్రి లో శనివారం రాత్రి చిలక మానస,(21)(రామారం గ్రామానికి చెందిన మహిళ) ఆవు దొడ్డి మహేష్ (21) (తుమ్మ గూడెం గ్రామం) చెందిన వారికి వైద్యులు తమ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించారు. ఒకే రోజు రెండు క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేసి ఇద్దరు రోగులకు కొత్త జీవితం ప్రసాదించారు. అనేక గంటలపాటు కొనసాగిన ఈ ఆపరేషన్ లో ఎముకలు, నరాలు, రక్తనాళాలు, సమర్థంగా కలిపి చేతిని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడంలో వైద్యులు విజయవంతమయ్యారు. ఈ శాస్త్ర చికిత్సలో ప్రత్యేక నైపుణ్యం అవసరమైందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం బాధితులు వైద్యుల పర్యవేక్షణలో కోరుకుంటున్నారని, వారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని ఆస్పత్రి వర్గాలు తెలియజేశాయి. ఈ సందర్భంగా హెల్తి పై హాస్పటల్ చైర్మన్ మతకాల చలపతిరావు మాట్లాడుతూ "ఇలాంటి క్లిష్ట ఆపరేషన్లు సాధారణంగా చాలా ఖర్చుతో కూడుకున్నవి అని అయితే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద రోగులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా చికిత్స అందించడం సాధ్యమవుతోంది అన్నారు. సమయానికి ఆసుపత్రికి చేరుకోవడం వల్ల ఈ ఆపరేషన్ విజయవంతమైంది" అని తెలిపారు.ప్రస్తుతం బాధితుడు కోలుకుంటున్నాడని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా చికిత్స అందడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ,వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఇలాంటి సేవలు అందించడం హెల్తీ పై హాస్పటల్ ముందుంటుందని ఆరోగ్యశ్రీ పథకం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నదని తెలిపారు.

# మోడీ జీ కో హటావో -- కిసానో కో బచావో నినాదాలతో కిసాన్ న్యాయ్ సత్యాగ్రహ దీక్ష

మహబూబాద్ జిల్లా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అజ్మీర సురేష్ గారి ఆధ్వర్యంలో, కార్వాన్ నియోజకవర్గంలోని భాపు ఘాట్ వద్ద గత 10 రోజులుగా కొనసాగుతున్న కిసాన్ న్యాయ్ సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో పలువురు ప్రముఖ నాయకులు పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు, యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు శ్రీ ఉదయ్ భాను ఛిబ్ గారు, రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ కె.ఆర్ భవ్య గారు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి గారు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు పాల్గొని దీక్షకు మద్దతు ప్రకటించారు.అలాగే రాష్ట్ర సెక్రటరీ మరియు మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జ్ శ్రీ భూక్య వెంకటేష్ గారు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ గారు, దంతాలపల్లి మండల అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్ గారు, మరిపెడ మండల అధ్యక్షులు నరేష్ నాయక్ గారు, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొర్ని అనిల్ గారు, నర్సింహులపేట మండల ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్ రజక గారు, కురవి మండల ఉపాధ్యక్షులు శ్రీధర్ గౌడ్ గారు. యువజన నాయకుడు అఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు






రైతు భరోసా...
"రెండో విడత నిధుల" విడుదలకు ముహూర్తం ఖరారైంది
ఈ నెల 20న భూపాలపల్లి జిల్లా కాటారంలో జరిగే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులు విడుదల చేయనున్నారు.
రెండో విడతలో 1-5 ఎకరాల్లోపు భూమి ఉన్న 45.11 లక్షల మంది రైతులకు రూ.5,653 కోట్లు జమ అవుతాయని వ్యవసాయశాఖ తెలిపింది.
గత నెల 23న తొలి విడత కింద ఎకరం లోపు ఉన్న 68 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,590 కోట్లు జమ చేసింది..
నేనావత్ దేవరన్ నాయక్
కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు









RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ఏకపక్ష తొలగింపులు!

బీహార్‌లో వివాదాస్పదమైన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ(సర్)ను పూర్తి చేసిన ఎన్నికల సంఘం 47 లక్షల మందిని తొలగించి తుది ఓటరు జాబితాను ప్రకటించడం దారుణం. ఆరు శాతం ఓటర్లను తొలగించడం అసాధారణమే! అది కూడా సర్‌కు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ పార్టీల నాయకత్వంలో ప్రజా నిరసనలు, సుప్రీంకోర్టులో కేసు నడిచి ఎన్నికల సంఘానికి ధర్మాసనం కొన్నిసార్లు మొట్టికాయలు వేసిన తరువాత కూడా ఈ స్థాయిలో తొలగింపులంటే ప్రజాగ్రహం, కోర్టు చీవాట్లు లేకపోతే ఇసి ఇంకెన్ని లక్షల మంది ఓటర్లను తొలగించేదో కదా! సర్ ప్రక్రియకు ముందు బీహార్‌లో 7.89 కోట్ల మంది ఓటర్లు ఉంటే, అందులో 65.63 లక్షల మంది ఓటర్లను తొలగించి 7.24 కోట్లతో ముసాయిదా ప్రకటించింది. వీరిలో మరణించిన, నకిలీ పత్రాలు సమర్పించిన వారిని, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల చిరునామాలను నవీకరించినట్టు ఇసి తెలిపింది. సర్ ప్రక్రియలో కొత్త ఓటర్ల పేర్లను కూడా జాబితాలో చేర్చినట్టు పేర్కొంది. కానీ ఈ వాదన సత్యదూరం. ఎందుకంటే ముసాయిదా కన్నా 17.87 లక్షల మంది ఓటర్లు పెరిగినా వీరిలో 16.56 లక్షలకు పైగా యువత కొత్తగా ఓటర్ రిజిస్ట్రేషన్ కోసం ఫారం-6ను సమర్పించినవారే. పెరిగినదాంట్లో 93 శాతం మంది యువ ఓటర్లు. కనుక తొలి ముసాయిదాలో తొలగించిన 65.63 లక్షల ఓటర్లలో నవీకరించినా లేక సుప్రీం చెప్పాక అంగీకరించిన ఆధారాలతో చేర్చినవి అనుకున్నా అవి కేవలం ఒక లక్షకు అటు ఇటు మాత్రమే వుంటాయి. ఇదీ ఇసి నిర్వాకం.



సర్ పేరిట ప్రజల హక్కులను హరించొద్దని, ఓటర్ల జాబితాను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నవీకరించాలని ఇసిని కోరుతూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించడం స్వాగతించదగినది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ సోమవారం ప్రవేశపెట్టిన తీర్మానానికి పాలక ఎల్‌డిఎఫ్, ప్రతిపక్ష యుడిఎఫ్ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం హర్షణీయం. సర్ చేపడుతున్న సమయం, 2002 జాబితాను ఆధారంగా వినియోగించాలనే నిర్ణయం, ఓటర్ల కోసం నిర్దేశించిన అర్హత షరతులపై అసెంబ్లీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మైనారిటీ కమ్యూనిటీలు, మహిళలు, పేద కుటుంబాలు, ఎస్‌సి, ఎస్‌టి తెగలు, ఎన్‌ఆర్‌ఐ కేరళీయ ఓటర్ల హక్కును సర్ నిరాకరించవచ్చునని తీర్మానంలో పేర్కొంది. కేరళలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని, 2026లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఈ సమయంలో సర్ చేపట్టాలనే ఇసి ఎత్తుగడ దురుద్దేశంతో కూడుకున్నదన్న విమర్శ సహేతుకమే! ఇసి నిర్ణయం జాతీయ పౌర రిజిస్టర్ (ఎన్‌ఆర్‌సి)ను అమలు చేయడానికి పరోక్ష మార్గమంటూ తీర్మానం ఆందోళన వ్యక్తం చేయడం సబబైనది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్న నేపథ్యంలో.. అవి పూర్తయ్యేంత వరకు సర్‌ను వాయిదా వేయాలన్న డిమాండ్ శత శాతం సమర్థనీయం. సర్ రాజ్యాంగ చెల్లుబాటు సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నప్పటికీ.. ఎన్నికలు సమీపిస్తున్న కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో దాన్ని అమలు చేయడంపట్ల ఇసి చూపుతున్న ఆతృత అమాయకపు చర్యగా అనుకోరాదు. పౌరసత్వ సవరణ చట్టాన్ని పునరుద్ధరింపచేసేందుకు వినియోగించే సెక్షన్లను సర్‌లో వినియోగించడం, పౌరసత్వాన్ని మత ఆధారితంగా చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న పెద్ద సవాలుగా భావించవలసి వుంటుంది. 1987 తర్వాత జన్మించిన వ్యక్తులు వారి తల్లిదండ్రుల్లో ఎవరికైనా పౌరసత్వానికి సంబంధించిన ఆధారాలను సమర్పించాలనే షరతు వయోజన ఓటు హక్కును విస్మరిస్తుంది. 2003 తర్వాత జన్మించిన వ్యక్తులు ఇద్దరు తల్లిదండ్రుల పౌరసత్వ ఆధారాలను సమర్పించాలి. సుప్రీంకోర్టు గట్టిగా ఆదేశించిన తరువాత మాత్రమే ఆధార్ కార్డును ప్రాతిపదికగా అంగీకరించిందంటే ఓటర్లను జాబితాలకు దూరం చేయడానికి ఇసి ఎంతలా యత్నిస్తుందో విదితమవుతోంది. రికార్డులను రూపొందించలేకపోయారనే సాకుతో ఓటర్ల జాబితా నుండి వ్యక్తులను మినహాయించడం రాజ్యాంగం హామీ ఇచ్చిన వయోజన ఓటు హక్కును తిరస్కరించడమే. అక్టోబర్ 7వ తేదీ నుండి జరగనున్న సుప్రీంకోర్టులో తుది వాదనల అనంతరం సర్ చట్టబద్ధత విషయం తేలనుంది. ప్రస్తుతం సాగుతున్న ఎన్నికల కమిషన్ బీహార్ సందర్శన తర్వాత ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించవచ్చని వార్తలొస్తున్నాయి. ఈ ఉత్కంఠకు ఎలా తెర పడుతుందో మరి!

# భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

**న్యూఢిల్లీ :**

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండిస్ట్రీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండిస్ట్రీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



## కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

# కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

## చర్యలు ప్రారంభించిన టిసిఎస్

**న్యూఢిల్లీ :**

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది.

ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

### గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10–15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

**అమరావతి :**

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎన్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎస్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

## రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.

# ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలు జయప్రదం చేయండి



**నేరేడుచర్ల:-ఏప్రిల్ 18 అన్వేషనేత్రం**

సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

మే ఒకటవ తేదీన జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవశీ వేడేను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు శనివారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల ముఖ్యుల సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.... శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా మే ఒకటవ తేదీ మేడే ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుంటారని ఎనిమిది గంటల పని విధానం కొరకు అమెరికా నగరంలో ప్రారంభమైన కార్మిక సమ్మె ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి నాటి పాలకుల మెడలు ఉంచి ఎనిమిది గంటల పని దినాలు సాధించుకున్న గొప్ప రోజు మేడే అని ఆయన అన్నారు కానీ భారతదేశంలో ఇటీవల కాలంలో అధికారంలో వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మళ్ళీ పది గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నదని ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగుకోడ్ లుగా కుదించి కార్మిక హక్కులను హరించి వేశారని ఈనాడు కార్మికులకు సంఘం పెట్టుకునే అవకాశాలు లేవని సమ్మె చేసే హక్కు లేకుండా చేశారని అందువల్ల దేశవ్యాప్తంగా ఉన్న సంఘటిత... అసంఘటిత రంగంలోని కార్మికులు ఐక్యమై కేందంలో అధికారం ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దించిన రోజే కార్మికులకు నిజమైన మేడే అని ఆయన అన్నారు నిన్న పార్లమెంట్లో డీ లిమిటేషన్ బిల్లును మహిళా బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వానికి దిమ్మ తిరిగి బొమ్మ కనిపించిందని రానున్న రోజుల్లో కూడా ఇండియా కూటమి చేతిలోఎన్డీఏ కూటమికి పరాభవం తప్పదు అని ఆయన జోష్యం చెప్పారు సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ూా లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ శీలం రాంబాబు ఉన్నారు.

# రమణారెడ్డిని సన్మానించిన పీసీసీ అధికార ప్రతినిధి జిన్నారెడ్డి



**నేరేడుచర్ల:-ఏప్రిల్ 18 అన్వేషనేత్రం**

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణానికి చెందిన న్యాయవాది రెడ్డిమళ్ళ రమణారెడ్డిని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జిన్నారెడ్డి శ్రీనివాస రెడ్డి ఘనంగా సన్మానించారు. రమణారెడ్డి ఇటీవల జరిగిన హుజూర్ నగర్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధికార ప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా శనివారం ఆయన స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి పూలమాలలతో, పట్టు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధిగా, హైకోర్టు న్యాయవాదిగా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ కి తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. హుజూర్ నాగర్ బార్ అసోసియేషన్ కి 55 ఇంచుల ఎల్ఈడి కలర్ టీవీని అందజేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో నేరేడుచర్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశెట్ల రమేష్ బాబు,మాజీ కౌన్సిలర్ కుంకు శ్రీనివాసరావు, రబ్బాని, బ్యాంక్ సైదులు, ధీరావత్ శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండో యూఎస్ ట్రేడ్ డీల్ ను రద్దు చేసుకోవాలి- పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్



నేడు తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారి అధ్యక్షతన జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ భాను చిబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇండో యూఎస్ ట్రేడ్ డీఎల్ కి వ్యతిరేకంగా ఇందిరా పార్కు ధర్నా చౌక్ వేదికగా జరిగిన మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, పెద్దవంగర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హరికృష్ణ, పాలకుర్తి నియోజకవర్గ సోషియల్ మీడియా కో ఆర్డినేటర్ లోడంగి అశోక్ యాదవ్, పాలకుర్తి మండల సోషియల్ మీడియా కో ఆర్డినేటర్ నారగాని రాము, యువజన కాంగ్రెస్ నాయకులు రాము మరియు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.





రాచమళ్ళ జగన్మోహన్ కు దళిత రత్న అవార్డు వచ్చిన సందర్భంగా
అద్భుతమైన సన్మానం చేసివారు
వీ౹ూా రాష్ట్ర కార్యవర్గం పోతరాజు యాదయ్య
మంచర్ల రాజు మైలారం రత్నం ముదువేలు శంకర్
మద్దిలేటి మాదిగ రాచమళ్ళ చిట్టీ బాబు అనేక మంది నాయకులు వచ్చి ఘనంగా సన్మానం చేసినారు.

# వెల్లుగుట్ట శ్రీ దుర్గ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం. .హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి







ఉప్పల్ వెలుగుటలోని శ్రీ దుర్గ మల్లికార్జున స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గా గొరిగే మల్లేష్ గారు,ధర్మకర్తలుగా తేజవత్ రాజు గారు,మారం దిలీప్ కుమార్ గారు,చెన్ రెడ్డి కృష్ణారెడ్డి గారు,రౌండ్ల శ్రీకాంత్ రెడ్డి గారు,గుండు రాజు గారు,తేజావత్ జ్యోతి గారు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జుూ శ్రీకాంత్ గారు, ఇన్స్పెక్టర్ ప్రణీత్ గారు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు విజయ్ కుమార్, లక్ష్మారెడ్డి,గణేష్ నాయక్, కిషన్ నాయక్,ఆగం రెడ్డి, ధర్మేందర్ నాయక్, శ్రీనివాస్ చారి, పవన్, మురళీకృష్ణ ముదిరాజు, సల్మాన్ బాబు, వాసు నాయక్, సుమన్, కురుమ సంఘం నాయకులు హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత--జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం,ఏప్రిల్ 18:

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ నజీరుద్దీన్ కుటుంబానికి తెలంగాణ పోలీస్ శాఖ తరఫున ఆర్థిక సహాయం అందజేయబడింది. తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ గారి ఆదేశాల మేరకు, విధుల్లో ఉండగా మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ పోలీస్ విధవ నిధి ద్వారా మొత్తం రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) మంజూరు చేయబడింది. ఈ నిధి నుండి మంజూరైన చెక్కును, మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ నజీరుద్దీన్ సతీమణి షాహినా బేగం గమకి, నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది తమ విధుల్లో ప్రజల భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, అలాంటి సిబ్బంది సేవలను ప్రభుత్వం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని తెలిపారు.



# ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారము ధాన్యం సేకరణ చేయాలి.

**రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎన్ కోదండ రెడ్డి.**

**నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్**

**నల్లగొండ,అన్వేషనేత్రం,ఏప్రిల్ 18:**

ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారమే ధాన్యం సేకరణ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎన్. కోదండ రెడ్డి అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మిన తర్వాత మిల్లులకు వెళ్లాల్సిన అవసరం లేదని,ఒకవేళ ఎవరైనా రైతులను రైస్ మిల్లులకు పంపిస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. శనివారం రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావి ,ఎస్ఎల్ బి సీ మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలోని ధాన్యపు రాశులు, తేమ, తాలు,తరుగు తదితర వివరాలను తెలుసుకోవడమే కాకుండా ధాన్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం రెండుచోట్ల రైతులు, హమాలీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ధాన్యం సేకరణ పాలసీకి విరుద్ధంగా ఎవరు సేకరణ చేయకూడదని, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, ఇందుకు సంబంధిత శాఖల అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల ప్రమేయం ఉండరాదని ,కొనుగోలు కేంద్రంలో రైతు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు మాత్రమే సంబంధం ఉంటుందని, ధాన్యం అమ్మిన వెంటనే రైతుకు పక్కా రశీదు ఇవ్వాలని, అనంతరం రైతు బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రం నుండి మిల్లులకు ధాన్యాన్ని పంపించిన తర్వాత మీల్లులకు వెళ్లాల్సిన బాధ్యత అధికారులదేనని, ధాన్యం విషయంలో రైస్ మిల్లర్ల పెత్తనం కుదరదని, గతంలో పద్ధతి చెల్లదని ఆయన స్పష్టం చేశారు. తాలు ,తరుగు ,తేమకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రైతులు కొనుగోలు కేంద్రంలోనే పరిష్కారం చేసుకోవాలని, మిల్లర్లకు ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం





నిర్దేశించిన ప్రకారం క్వింటాలకు 45 రూపాయలు మాత్రమే హామాలి చార్జీ తీసుకోవాలని, అంతకుమించి ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం సేకరణలో ప్రజాప్రతినిధులు ,అధికారులు రైతులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. ఎఫ్ సి ఐ గైడ్ లైన్స్ ప్రకారం రబీ ధాన్యం కొనుగోలు కు సంబంధించి తేమ, తరుగు వంటివి కొనుగోలు కేంద్రం లోనే ముందే చూసుకోవాలని, రైతుల సొంత ఖర్చులతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువస్తారని, తాలు, తరుగు పేరుతో వారిని ఇబ్బంది పెట్టడం భావ్యం కాదని, శాస్త్రీయంగా మద్దతు ధర వచ్చేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాంటా వేయకముందు తాలూ, తరుగు, తేమ హమాలీ పేరుతో కొనుగోలు కేంద్రాలలో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇకపై ఇలాంటివన్నీ ఉండడానికి వీలులేదని, ధాన్యం సేకరణ విధానాల ప్రకారమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఎవరైనా తేమ,తరుగు, తాలు పేరుతో రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని అన్నారు. ఇకపై ఇలాంటి అన్ని ఆపివేయాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాగా పలువురు రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో మిల్లర్లు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తరుగు, తాలు, తూకం పేరిట అనవసరంగా మిల్లుల వద్ద లారీలను ఆపుతున్నారని, లారీకి 10 క్వింటాళ్ల చొప్పున తరుగు తీస్తున్నారని ,ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించాలని కోరారు. రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న మాట్లాడారు. రైతు సంక్షేమ కమిషన్ మెంబెర్ సెక్రెటరీ గోపాల్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, డిఎస్ఓ, తహసిల్దార్ పరశురాం, మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఆదర్శ రైతు రామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్ ఇందిరా పార్క్ -ధర్నా చౌక్ వద్ద జరిగిన యువజన కాంగ్రెస్ మహా ధర్నా కార్యక్రమం లో పాల్గొన్న.....

నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రఘుమా రెడ్డి గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుగుడు రవి యాదవ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్,నియోజకవర్గ కార్యదర్శి పెద్దింటి అనిల్ రెడ్డి,రామన్నపేట మండల అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్, నార్కెట్ పల్లి మండల అధ్యక్షులు జిల్లా పృథ్వీ రాజ్,మండల ఉపాధ్యక్షులు మేడి నవీన్ కుమార్,దేశబోయిన లింగస్వామి,ఆరూరి శివ కుమార్,అందే శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు





దేవరుప్పుల మండలం నిర్మలా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు సభ్యుడు కల్వల నగేష్, అలాగే సీనియర్ నాయకుడు కడబోయిన సోమన్న బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా మాట్లాడిన వారు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మరియు ప్రజా సేవ పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌరవ దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి గారి రేపటి 19/4/2026 ఆదివారం షెడ్యూల్.



1. ఉదయం 9–00 గంటలకు ×ఖూ ఆధ్వర్యంలో భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామంలో మరియు ఉదయం 9–30 గంటలకు ఐజమీా ఆధ్వర్యంలో అన్నసాగర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారు.
2. ఉదయం 10–00 గంటలకు ౹ాూజూ ఆధ్వర్యంలో మూసాపేట్ మండలం జానంపేట గ్రామంలో మరియు ×ఖూ ఆధ్వర్యంలో 10–30 గంటలకు కొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారు.
3. ఉదయం 11–00 గంటలకు కౌకుంట్ల మండలం పేరూరు గ్రామంలో౹ాూ పాఠశాల 75 ఏళ్ల డైమండ్ జూబ్లీ వేడుకలలో మంత్రివర్యులు శ్రీ. వాకిటి శ్రీహరి గారితో కలిసి పాల్గొంటారు.కావున ఇట్టి కార్యక్రమాలలో సర్పంచ్ లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్, చీూఖ×, ×చీుఖజ, సేవదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనగలరు.
ఇట్టి కార్యక్రమంలో ప్రింట్ ఒ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొనగలరని విజ్ఞప్తి.లి
కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా.
లిదేవరకద్ర నియోజకవర్గం.






హన్మకొండలోని ఐజజ భవన్ లో రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గారి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళ కాంగ్రెస్ సన్నాహక సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు..ఈ సమావేశానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు హాజరై మాట్లాడుతూ, మహిళల భాగస్వామ్యం పార్టీ బలోపేతానికి కీలకమని తెలిపారు. రాబోయే కార్యక్రమాల్లో మహిళ కాంగ్రెస్ నేతలు చురుకుగా పాల్గొని పార్టీని మరింత బలపరచాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు, వర్ధన్నపేట



ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య గారు, నగర మేయర్ గుండు సుధారాణి గారు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు మరియు చైర్మన్ ఇనుగులా వెంకట్రామిరెడ్డి గారు, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆయూబ్ ఖాన్ గారు పాల్గొన్నారు..సమావేశంలో మహిళ కాంగ్రెస్ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు..



తెలంగాణ సీఎం రేవంత్ అన్నను
మర్యాద పూర్వకంగా కలిసిన
ఆలేర్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న

## రైతు భరోసా విడుదల కార్యక్రమం విజయవంతం చేయాలి -- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

ఈ రోజు మంథని లోని మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో కాటారంలో నిర్వహించనున్న



రైతు భరోసా విడుదల కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలోమంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు. రాష్ట్ర నాయకులు మహిళలు తదితరులు



పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ, రైతు భరోసా పథకం రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మంథని, రామగిరి, కమాన్పూర్, ముత్తారం. పాలకుర్తి మండలాల అధ్యక్షులు,గౌరవ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి గారు పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.అలాగే కార్యక్రమం సజావుగా జరిగేలా బాధ్యతలు కేటాయించి, ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.









అంతరిక్ష ఒ రక్షణ రంగాల్లో అగ్రగామిగా తెలంగాణ
.అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తున్న రాష్ట్రం.
.గ్లోబల్ హబ్ గా ఎదుగుతున్న హైదరాబాద్.
.డిఫెన్స్ ఒ ఏరోస్పేస్ రంగంలో విస్తృత ఉపాధి.
.యువతకు భారీ ఉద్యోగ అవకాశాలు..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్




న్యాయం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది.
న్యాయం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది" అనే
వాక్యం, తరచుగా న్యాయపరమైన విజయాలు లేదా ప్రజాస్వామ్య ప్రక్రియలు సజావుగా సాగినప్పుడు, ముఖ్యంగా కఠినమైన పోరాటాల తర్వాత, సంతోషాన్ని వ్యక్తపరచడానికి ఉపయోగించబడుతుంది. ఇది తరచుగా రాజకీయ, చట్టపరమైన తీర్పుల సందర్భంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరినప్పుడు వినిపించే విజయోత్సాహం.



# అరైవ్ - అలైవ్ కార్యక్రమం











టైమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఎఱఎవం ౹రాతీశీజూవతీఎ జుఞజూశీ 2026 ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి గారు మాట్లాడుతూ..హైదరాబాద్ దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడి కేంద్రంగా ఎదుగుతోందని తెలిపారు.. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి దిశగా ముందుచూపుతో పనిచేస్తూ,మౌలిక సదుపాయాల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు..రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.40,000 కోట్లకు పైగా కేటాయించామని,ఆర్ అండ్ బి శాఖ పరిధిలో సుమారు రూ.70,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని వెల్లడించారు..ప్రధానంగా రీజినల్ రింగ్ రోడ్ (===),రేడియల్ రోడ్లు,గ్రీన్‌ఫీల్డ్ హైవేలు,ఎక్స్‌ప్రెస్ కారిడార్లు,ఎలివేటెడ్ కారిడార్లు,ఫ్లైఓవర్లు వంటి ప్రాజెక్టులు నగర కనెక్టివిటీని మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు..ఈ ప్రాజెక్టులతో ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా,కొత్త అభివృద్ధి కేంద్రాలు ఏర్పడి రియల్ ఎస్టేట్ రంగానికి భారీ ఊపు లభిస్తుందని పేర్కొన్నారు..స్థిరమైన ధరలు,మెరుగైన మౌలిక సదుపాయాలు,పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం,ప్రభుత్వ మద్దతుతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం దేశంలోనే సమతుల్యంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఒకటిగా నిలుస్తోందని మంత్రి అన్నారు..టైమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రాపర్టీ ఎక్స్‌పోకు విశేష స్పందన లభిస్తోందని పేర్కొంటూ,నిర్వాహకులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు..



తెలంగాణ రాష్ట్ర డిజీపి శివధర్ రెడ్డి గారికి మా చెరువుగట్టు రామలింగేశ్వర స్వామి వారి చిత్రపటాని బహుకరించి మా గ్రామ గౌరవానీ పెంచిన జిల్లా యస్ పి గారికి,డీస్పీ గారికి,నార్కట్ పల్లి సీఐ గారికి,ఎసై గారికి ధన్యవాదములు..



బి. జె. పి కుట్రలను తిప్పికొట్టాలి డీ లిమిటేషన్, మహిళా రిజర్వేషన్ పేరుతో దక్షణ భారత రాష్ట్రాల ప్రాతినిధ్యాలను తగ్గించే మోడీ ప్రభుత్వం ప్రయత్నాలను గౌ.శ్రీ. రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో ఇండియా కూటమి తిప్పికొట్టడం ప్రజాస్వామ్య విజయమని టి పి సి సి అధికార ప్రతినిధి శ్రీ ధరావత్ వెంకన్న నాయక్ అన్నారు. ఈ రెండు బిల్లులతో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే నష్టాలను వివరిస్తూ, దక్షిణాది రాష్ట్రాలను ఏకం చేసినా ఘనత మన గౌ.ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందని అన్నారు. భారత దేశ ఐక్యతే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమున్నారూ.








అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా నేడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని పంచవతీ విద్యాలయ లో అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు, రాష్ట్ర పశుసంవర్ధక మరియు యువజన క్రీడాల శాఖ మంత్రివర్యులు శ్రీ. వాకిటి శ్రీహరి గారు తదితర ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ.జి.మధుసూదన్ రెడ్డి (+వీ=) గారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు..దాని ఫలితమే పార్లమెంట్ లో మహిళా బిల్లు విగిపోయింది.మహిళా బిల్లుకు అన్ని రకాల సహకారాన్ని అందించింది కాంగ్రెస్ పార్టీ.కానీ భాజపా డిలిమిటెషన్ కు మహిళా బిల్లు కు లింకు పెట్టింది.కుట్రపూరితంగా బీజేపీ మహిళ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టింది.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నం చేసింది బీజేపీ.తెలంగాణా రాష్ట్ర ఏర్పాటును బీజేపీ ఎంపీలు పాకిస్తాన్ విభజనతో పోల్చడం దుర్మార్గం.భాజపా నాయకులు తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలిగా మహిళను నియమించింది... ఎందుకని బీజేపీ జాతీయ అధ్యక్షురాలుగా ఒక మహిళకు ఈ రోజు వరకు అవకాశం ఇవ్వలేకపోయింది.తేజస్వి సూర్య వ్యాఖ్యలను పార్లమెంటు రికార్డుల నుంచి వెంటనే ప్రస్తుత డీలిమిటేషన్ ప్రక్రియ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుంది.మహిళా బిల్లును ఇండిజువల్ గా ప్రవేశపెడితే కాంగ్రెస్ ముందుండి ఆ బిల్లును పాస్ అయ్యేలా బాధ్యత తీసుకుంటుంది.కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ లకు కట్టుబడి ఉంది..మహిళలకు ప్రాతినిధ్యం వహించేది కాంగ్రెస్ పార్టీనే.పశ్చిమ బెంగాల్ తమిళనాడు రాష్ట్రాల్లో ఎన్నికల రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ ఈ బిల్లులు తెరమీదకు తెచ్చింది తప్ప వారికి మహిళా రిజర్వేషన్ల పై వారికి చిత్తశుద్ధి లేదు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రీ. దామోదర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే శ్రీ. చిక్కుడు వంశీ కృష్ణ గారు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ. ఒబేదుల్లా కొత్వాల్ గారు, మహబూబ్ నగర్ మేయర్ శ్రీమతి. మమత గారు, డిప్యూటీ మేయర్ శ్రీ. సురేందర్ రెడ్డి గారు, మూడ చైర్మన్ శ్రీ. లక్ష్మణ్ యాదవ్ గారు, భూత్పూర్ మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ. బాల కోటి గారు, తదితర ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలు ఇక మోసపోవడం లేదు.

అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు సీఎల్పీ మీడియా సెంటర్ వద్ద మాట్లాడుతూ :-నిన్న పార్లమెంట్‌లో ఈ దేశాన్ని కబళించేందుకు చూసిన బీజేపీ కుట్రలను ఈ సందర్భంలో తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా బీజేపీ చేస్తున్న రాజకీయాలకు దేశ ప్రజలు ఇక మోసపోవడం లేదు.భారతదేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు ఒకే




వేదికపైకి వచ్చి 'ఇండియా' కూటమిగా ఏర్పడి బీజేపీకి గట్టి ప్రత్యామ్నాయం చూపిస్తున్నాయి. ఈ కూటమికి నాయకత్వం వహిస్తున్న శ్రీ రాహుల్ గాంధీ గారు మరోసారి తన నాయకత్వాన్ని నిరూపించారు.డీలిమిటేషన్ అంశాన్ని మహిళా రిజర్వేషన్ బిల్లుతో లేదా ఇతర బిల్లులతో లింక్ చేయడం పూర్తిగా తప్పు. ఇది ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేసే విధంగా ఉంది. అభివృద్ధిలో ముందున్న దక్షిణాది రాష్ట్రాలకు ఈ బిల్లు వల్ల నష్టం కలుగుతుంది.ఈ అన్యాయాన్ని అడ్డుకోవడానికి దక్షిణాది రాష్ట్రాలన్నీ ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉంది. అందుకే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి రావాలని మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు పిలుపునిచ్చారు.ఈ పోరాటంలో తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు బలమైన శక్తిగా పనిచేశారు. శ్రీ రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో 'ఇండియా' కూటమి బలంగా ఈ బిల్లును అడ్డుకుంది.మోదీకి కౌంట్‌డౌన్ మొదలైంది. దక్షిణాది రాష్ట్రాలకు మోదీ అన్యాయం చేయాలని చూస్తుంటే, శ్రీ రాహుల్ గాంధీ గారు, మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు గట్టిగా నిలబడి ఈ రోజు బిల్లును అడ్డుకోవడం గొప్ప విషయం.మహిళా రిజర్వేషన్ బిల్లుపై కూడా బీజేపీ వైఖరి స్పష్టంగా లేదు. ఈ బిల్లు విషయంలో బీజేపీ ద్వంద్వనీతి కనిపిస్తుంది. మహిళా బిల్లును అమలు చేయాలనే ఉద్దేశం లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం బిల్లును వాడుకుంటున్న విధానం నిన్న తేటతెల్లమైంది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి వ్యాఖ్యలే ఈ విషయాన్ని బయటపెట్టాయి. బిల్లు ఆమోదం పొందకపోయినా తమకు నష్టం లేదని చెప్పడం వారి అసలు ఉద్దేశాన్ని వెల్లడిస్తుంది.దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు గట్టిగా తిప్పికొడుతున్నారు. ఈ నేపథ్యంలో 'ఇండియా' కూటమి దేశాన్ని రక్షించే శక్తిగా నిలుస్తోంది.భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, చిన్న రాష్ట్రాల హక్కులను రక్షించడానికి మా 'ఇండియా' కూటమి పోరాటం కొనసాగుతుంది.తెలంగాణ రాష్ట్రం తరపున, దక్షిణాది రాష్ట్రాల ఐక్యత కోసం కృషి చేస్తున్న శ్రీ రేవంత్ రెడ్డి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.



**నకిరేకల్ :-**

శాలిగౌరారం మండలం బండమీదిగూడెం గ్రామానికి చెందిన మొట్టు ఉత్తరయ్య గారు ఇటీవల అనారోగ్యంతో బాధపడగా, వారి చికిత్స నిమిత్తం ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ రిలీఫ్ ఫండ్) ఆర్థిక సహాయ చెక్కును ఈరోజు అందజేసిన బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చెర్మన్ పూజర్ల శంభయ్య గారు..ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత - శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల రాఘవరెడ్డి గారు, లింగాల వెంకన్న గారు, కొండ వెంకన్న గారు, షేక్ జహంగీర్ గారు పాల్గొన్నారు..







RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# డకౌట్ల సునామీని క్రియేట్ చేస్తున్న అభిషేక్ శర్మ

పంజాబ్ లయన్.. అభిషేక్ శర్మ అంటేనే మైదానంలో సిక్సర్ల వర్షం గుర్తుకు వస్తుంది. క్రీజులోకి వచ్చాడంటే చాలు.. బౌలర్ ఎవరైనా లెక్కచేయకుండా బంతిని బౌండరీ అవతలకు పంపించడమే లక్ష్యంగా విరుచుకుపడాడు. 2024 ఐపీఎల్‌లో చెలరేగిపోయిన ఈ యువ సంచలనం.. తన పవర్‌ఫుల్ హిట్టింగ్‌తో ప్రత్యర్థులను వణికించాడు. స్ట్రైక్ రేట్‌లో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతూ.. టీమ్ ఇండియాకు భవిష్యత్ స్టార్‌గా ఎదిగాడు. కానీ ఇప్పుడు ఏమైంది.. పరుగుల వరద పారిస్తాడనుకుంటే.. డకౌట్ల సునామీని క్రియేట్ చేస్తున్నాడు. ఉప్పల్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచులో 16వ సారి డక్ అయ్యాడు. క్రికెట్లో.. గోల్డెన్ డక్ అంటే ఏ బ్యాటర్ కైనా ఓ పీడకల అనే చెప్పాలి. కానీ సన్ రైజర్స్ యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మకు మాత్రం ఇది కామన్ అయిపోయింది. సోమవారం ఉప్పల్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచులో జోఫ్రా ఆర్చర్ వేసిన తొలి బంతికే భారీ షాట్ కు ప్రయత్నించి బౌండరీ దగ్గర రవి బిష్ణోయ్ కి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కు చేరాడు. దీంతో ఐపీఎల్ కెరీర్ లో తన తొలి గోల్డెన్ డక్ ను ఖాతాలో వేసుకున్నాడు. అభిషేక్ శర్మకు, సున్నాకు మధ్య ఉన్న బంధం ఈ ఏడాదితో మరింత గట్టిపడింది. పరుగుల వరద పారిస్తాడనుకుంటే.. డకౌట్ల సునామీని సృష్టిస్తున్నాడు. కేవలం 18 ఇన్నింగ్స్‌ల్లోనే 7 సార్లు ఖాతా తెరవకుండానే అవుట్ అయ్యాడు. ఒక క్యాలెండర్ ఇయర్ లో అత్యధిక సార్లు డకౌట్ అయిన భారతీయుడిగా రోహిత్ శర్మ (6) సంజు శామ్సన్ (6) రికార్డులను బద్దలు కొట్టాడు అభిషేక్. 2026లో అభిషేక్ డక్ యాత్ర: న్యూజిలాండ్ సిరీస్ లో 2 సార్లు, టీ 20 ప్రపంచ కప్ లో 3 సార్లు.. అందులో హ్యాట్రిక్ డకౌట్లు కూడా ఉన్నాయి.. ఐపీఎల్ 2026 సన్ రైజర్స్ హైదరాబాద్ పై ఒకసారి.. ఇప్పుడు రాజస్థాన్ పై మరోసారి సాగింది. అయితే అభిషేక్ బ్యాటింగ్ శైలి ఒక గ్యాంబ్లింగ్ లాంటిది. క్రీజులోకి రావడం.. బ్యాట్ ఝులిపించడం.. దొరికితే సిక్సర్, లేదంటే డ్రెస్సింగ్ రూమ్ కి వెళ్లి సెల్ఫీ తీసుకోవడం. ఇదే అతనికి శాపంగా మారింది. తన మొత్తం టీ20 కెరీర్‌లో ఇప్పటివరకు 16 సార్లు డకౌట్ అయ్యాడు. 82 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 165 స్ట్రైక్ రేట్‌తో దాదాపు 2000 పరుగులు చేసిన సత్తా ఉన్నప్పటికీ.. నిలకడ లేని ఆట తీరు ఫ్యాన్స్‌ను టెన్షన్ పెడుతోంది. గతంలో కూడా అభిషేక్ ఇలాగే తడబడ్డాడు. మొన్నటి వరల్డ్ కప్‌లో వరుసగా మూడు సార్లు డకౌట్ అయిన తర్వాత.. సూపర్ ఎయిట్స్‌లో 55, ఫైనల్‌లో 52 పరుగులతో టీమ్ ఇండియాను ఆదుకున్నాడు. అంటే.. ఇతను కొడితే ఏనుగు కుంభస్థలాన్నే కొడతాడు. కానీ అది ఎప్పుడు జరుగుతుందో దేవుడికే తెలియాలి. ప్రస్తుతానికి మాత్రం ఈ జీరోల హోరు నుంచి బయటపడి.. ఎస్ఆర్‌హెచ్‌కి పవర్‌ఫుల్ స్టార్ట్ ఇవ్వడమే అభిషేక్ ముందున్న అతిపెద్ద సవాలు అని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు.







## బుమ్రాకు రవిచంద్రన్ అశ్విన్ మద్దతు

ముంబై ఇండియన్స్ ప్రధాన అస్త్రం జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం ఒక వింతైన పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. గత ఐదు ఐపీఎల్ ఇన్నింగ్స్‌ల్లో అతడు ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయాడు. వినడానికి నమ్మశక్యంగా లేకపోయినా, ఈ వికెట్ల కరువు రెండు సీజన్ల పాటు కొనసాగుతోంది. ఐపీఎల్ 2025 చివరి మ్యాచ్‌తో పాటు, ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో బుమ్రా వికెట్ లేకుండానే వెనుదిరిగాడు. అయితే, ఈ గణంకాలపై టీమ్ ఇండియా స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికరంగా స్పందించాడు. బుమ్రాను విమర్శించడం సరికాదని, ఆయన విలువ.. వికెట్లలో కాకుండా పరుగుల నియంత్రణలో ఉందని స్పష్టం చేశాడు.తాజా గణాంకాల ప్రకారం, బుమ్రా ఏకంగా 122 బంతుల నుండి ఒక్క వికెట్ కూడా తీయలేదు. అతని ఐపీఎల్ కెరీర్‌లో ఇదే అత్యంత సుదీర్ఘమైన వికెట్ లేని సమయం. పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్‌ల్లో బుమ్రా వికెట్లు దక్కించుకోలేకపోయాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA




## టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ మూవీ కాదు

### నటుడు యశ్ ఆసక్తికర విషయం వెల్లడి

భిన్న నేపథ్యాలున్న కథలతో పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు యశ్. ప్రస్తుతం నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లోనటిస్తున్నారు. దీనితో పాటు.. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్‌లో 'టాక్సిక్' చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'టాక్సిక్' టీజర్ చూసి అందరూ ఇది గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటున్నారని కానీ, ఇది అలాంటి చిత్రం కాదని స్పష్టం చేశారు. జూన్ 4న విడుదల కానున్న 'టాక్సిక్' గురించి యశ్ మాట్లాడుతూ.. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ సినిమా కాదు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. భిన్నమైన ప్రపంచం.. కొత్త కథాంశంతో రానుంది. ఆకట్టుకునే విజువల్స్ ఉన్నాయి. మొదటిసారి ఒక సినిమాను ఇంగ్లిష్‌లో కూడా తెరకెక్కిస్తున్నారు. టీమ్ అంతా ఎంతో ఉత్సాహంగా పని చేస్తోంది. నా అభిమానులు నా నుంచి ఏం ఆశిస్తున్నారో నాకు తెలుసు. అందుకే ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కచ్చితంగా ఇది మిమ్మల్ని అలరిస్తుంది. దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌తో పనిచేయడం చాలా గొప్ప అనుభవం. సినిమాపై స్పష్టమైన విజన్‌తో ఉన్నారు. యాక్షన్ మాత్రమే కాకుండా, బలమైన భావోద్వేగాలు కూడా ఈ సినిమాలో ఉంటాయని చెప్పారు. ఇక 'రామాయణ' మొదటి భాగం గురించి యశ్ పంచుకున్నారు. 'రణ్‌బీర్ అద్భుతమైన నటుడు. సినిమా విషయంలో మా ఇద్దరి విజన్, ఆలోచనలు ఒకేలా ఉన్నాయి. అది ఈ ప్రాజెక్ట్‌కి చాలా కలిసొచ్చింది. రామాయణ పార్ట్ 1లో మా ఇద్దరి కాంబినేషన్‌లో సీన్స్ లేవు' అని తెలిపారు. రణ్‌బీర్ రాముడిగా కనిపించనున్న ఈ 'రామాయణ'లో యశ్ రావణుడిగా నటిస్తున్నారు. దీపావళికి ఈ చిత్రం విడుదల కానుంది.



## వారణాసి కోసం దేవర సెట్స్ ?

సూపర్‌స్టార్ మహేష్ బాబు మరియు దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'వారణాసి' సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం వారణాసి టీమ్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా కోసం వాడిన టెక్నికల్ బ్యాక్‌డ్రాప్‌ను ప్రత్యేకంగా అండర్ వాటర్/వాటర్ సెట్స్ వినియోగించబోతున్నట్లు తెలుస్తుంది. 'దేవర' సినిమాలోని సముద్రపు సన్నివేశాల కోసం హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద భారీ వాటర్ ట్యాంక్ సెట్‌ను, బ్లూ మ్యాట్ టెక్నాలజీతో రూపొందించారు. ఇప్పుడు అదే సెట్‌ను 'వారణాసి'లో గంగా నది నేపథ్యంలో వచ్చే కీలక సన్నివేశాల కోసం రీ-డిజైన్ చేసి వాడుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ షెడ్యూల్ విదేశాల్లో జరగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ప్రయాణాలు రిస్క్ అని భావించిన రాజమౌళి, తెలివిగా ప్లాన్ మార్చి హైదరాబాద్‌లోనే షూటింగ్ కొనసాగిస్తున్నారు.





## కృష్ణావతారం మూవీ ట్రైలర్ విడుదల

మధురలోని అత్యంత పవిత్రమైన శ్రీ కృష్ణ జన్మభూమి వేదికగా 'కృష్ణావతారం' చిత్ర ట్రైలర్ గ్రాండ్‌గా విడుదలైంది. పవిత్ర పుణ్యక్షేత్రంలో వేలాది మంది భక్తుల సమక్షంలో జరిగిన ఈ వేడుకతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. దర్శకుడు హార్దిక్ గజ్జర్ విజువల్ వండర్‌గా తెరకెక్కించిన ఈ చిత్రంలో శ్రీకృష్ణుడి పాత్రలో సిద్దార్థ్ గుప్తా నటిస్తుండగా, రాధగా సుష్మిత భట్, సత్యభామగా సంస్కృతి జయాన, రుక్మిణిగా నివాషిని కృష్ణన్ కనిపించబోతున్నారు. క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు అథశ్రీకథ మోషన్ పిక్చర్స్ పతాకాలపై సజన్ రాజ్ కురుప్, శోభా సంత్, పూనమ్ ష్రాఫ్, పార్థ గజ్జర్ ఈ భారీ పౌరాణిక చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రకాష్ కపాడియా, రామ్ మోరి, అద్భుతమైన విజువల్స్ అందించారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434